# బాంబింగ్ స్క్వాడ్



మధుబాబు

# బాంబింగ్ స్క్వాడ్

(పాడో స్పై థ్రిల్లర్)

రచన:

మధుబాబు

*© Author*

*© Madhu Baabu*

*This digital book is published by -*

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

*All rights reserved.*

*No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.*

# బాంబింగ్ స్క్వాడ్

"ఫ్లైట్ నెంబర్ 04... రూట్ నెంబర్ 6... హాంకాంగ్ టు టోక్యో... ది బోయింగ్ ఈజ్ రెడీ టు టేకాఫ్ యిన్ ఫైవ్ మినిట్స్... ఆల్ పాసింజర్స్ ఆర్ రిక్వెస్టెడ్ టు బోర్డ్ ది ప్లేన్"

అని ఎనౌన్స్ చేశాయి లౌడ్‌స్పీకర్లు. అంతవరకూ రెలెటివ్స్‌తోనూ, ఫ్రెండ్స్‌తోనూ మాట్లాడుతూ నిలబడిన ప్రయాణీకులందరూ హడావుడిగా పోయి ప్లేన్‌లో కూర్చున్నారు.

సిగరెట్ ఆఖరి దమ్ము లాగి దూరంలో వున్న డస్ట్‌బిన్‌లోకి విసిరి, నెమ్మదిగా అడుగులు వేస్తూ విమానాన్ని సమీపించాడు శ్రీకర్. ప్రయాణీకులందర్నీ చెక్ చేసుకొని డోర్స్ క్లోజ్ చెయ్యటానికి సిద్ధంగా ఉన్న ది ప్లేన్. సిబ్బంది తాపీగా వస్తున్న శ్రీకర్‌ని చూసి చిరాకుగా ముఖాలు ముడుచుకున్నారు.

డోర్ సమీపంలో నిలబడి ఉన్న ఎయిర్‌హోస్టెస్‌ని చూసి చిరునవ్వుతో చేయి ఊపి తన సీటులో కూర్చున్నాడతను.

డోర్ క్లోజ్ అయింది. వాక్యూమ్ కంట్రోలర్ నిశబ్దంగా పనిచేయసాగింది. రన్‌వే వదలి గాలిలోకి లేచింది విమానం. మెల్లిగా కిందికి జారుతున్న మంచుతెరలను చీల్చుకుంటూ ప్రయాణం ప్రారంభించింది.

ట్రే నిండా విస్కీ గ్లాసులతో కాబిన్‌లోకి వచ్చింది ఎయిర్‌హోస్టెస్. ఎవరికే డ్రింక్ కావాలో అడిగి, అది సప్లయ్ చేయసాగింది.

విస్కీ చప్పరిస్తూ పక్కనే ఉన్న యువతిని మాటల్లోకి దించటానికి ప్రయత్నించాడు శ్రీకర్.

"హల్లో... మీరు కూడా టోక్యో వస్తున్నారా ?" అన్నాడు చిరునవ్వుతో.

అవునన్నట్లు తల ఊపిందామె.

"వింటర్‌లో టోక్యో చాలా అందంగా ఉంటుందట... మీరు టోక్యో చూడటానికే వస్తున్నారా... లేక ఏదయినా బిజినెస్ మీద వస్తున్నారా ?"

"జస్ట్ పర్సనల్ బిజినెస్" ముక్తసరిగా వచ్చింది సమాధానం.

సీట్ ముందున్న పోర్టబుల్ టేబిల్ మీద రకరకాల మ్యాగజైన్స్ ఉన్నాయి. మాట్లాడటం ఇష్టం లేనట్లు వాటిని చూడసాగిందా యువతి.

విధిలేక తనుగూడా మరొక మ్యాగజైన్ అందుకున్నాడు శ్రీకర్.

రెండు గంటలు నిముషాలలాగా గడిచిపోయాయి.

టోక్యో ఎయిర్‌పోర్టులో దిగింది విమానం.

అందరికంటె ముందు దిగి కస్టమ్స్ వారి చెకింగ్స్ కంప్లీట్ చేసుకొని కాంటీన్‌లోకి పోయాడు శ్రీకర్.

రంగు రంగుల దుస్తులు ధరించిన జపనీస్‌తో కళకళలాడి పోతున్నది ఎయిర్‌పోర్టంతా.

ఆ రద్దీలో ఒంటరిగా బయటికి పోతున్న ఆ యువతిని చూశాడు. 'పాపం! ఎవ్వరూ రిసీవ్ చేసుకోవటానికి రానట్లుంది' అనుకుంటూ జపాన్ టీ తాగి బయటికి వచ్చాడు.

* * * * *

"యువ్వార్ మిస్టర్ శ్రీకర్! ఇండియా నుంచి కేబిల్ గ్రాం ద్వారా రూం రిజర్వ్ చేసింది మీరే అనుకుంటాను!" స్వీట్ గా అడిగింది జపాన్ సుందరి.

"నేను కాదు, మా అంకుల్" అని రూమ్ తాళాలు అందుకొని ఎలివేటర్ వైపు పరుగు తీశాడు శ్రీకర్.

ఎయిర్ కండిషన్డ్ లక్జరీ రూమ్‌లో కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నాడు. సాయం సమయం కాగానే డ్రస్ ఛేంజ్ చేసుకొని కిందికి వచ్చాడు.

చీకటి పడగానే వింత వింత దీపాల వెలుగులో క్రొత్త అందాలను సంతరించుకున్నది టోక్యో నగరం. పేవ్‌మెంట్స్ మీద ఇసుక వేసినా రాలనంత రద్దీ ఏర్పడింది. సిగరెట్ కాల్చుకుంటూ తాపీగా నడుస్తున్నాడు శ్రీకర్. పక్కనే ఉన్న షోకేసుల్లోని 'ఎక్జిబిట్స్' ని ఆసక్తి గా గమనిస్తూ ముందుకు సాగాడు.

ఒక షాపు ముందు అనుకోకుండా ఎదురు పడింది ఆ యువతి.

"హల్లో మిస్! షాపింగ్‌కి వచ్చారా ?" చెరిగిపోని చిరునవ్వుతో ప్రశ్నించాడు.

ఉలిక్కిపడి అతనివైపు తిరిగిందామె. ఒకక్షణం గుర్తు చేసుకోవటానికి ప్రయత్నించింది.

"వాట్ మిస్ ? విమానంలో కలుసుకున్నాం! అప్పుడే మరచిపోయారా ?" మరింతగా టీజ్ వేశాడు శ్రీకర్.

ఆ మాటలతో అతనెవరో గుర్తు వచ్చింది కాబోలు చిరునవ్వు ముఖాన్ని వెలిగిస్తుండగా అతనితో కరచాలనం చేసిందా యువతి.

"హౌ డూ యు డూ మిస్టర్... ?"

"శ్రీకర్.... మై నేమ్ ఈజ్ శ్రీకర్."

"యస్ మిస్టర్ శ్రీకర్. నా పేరు రూసీ." తనను తాను పరిచయం చేసుకున్న ది.

"మీరు మంచి టైంలో కనపడ్డారండీ... ఒంటరిగా తిరగలేక చచ్చిపోతున్నా ను. బోర్ కొట్టేస్తున్న ది" అతని చేయి పట్టుకొని ముందుకు అడుగు వేస్తూ అన్న ది.

"నో... నో... శ్రీకర్ మీ పక్కన ఉంటే బోర్ అనేది మీ ఛాయలకు కూడా రాదు. కమాన్, అలా పోయి కొద్దిసేపు తిరిగివద్దాం" అంటూ ఆమెను వెంటబెట్టుకొని రోడ్డు చివరగా ఉన్న ఒక రెస్టారెంట్ లోకి తీసుకుపోయాడు శ్రీకర్.

జపాన్ అతిథి మర్యాదలకు పెట్టింది పేరు. వారు పరదేశీయులకు చూపించే గౌరవాభిమానాలు ప్రపంచంలో మరెక్కడా కన్పించవ్ అనటంలో అతిశయోక్తి ఏమీ లేదు.

వారిద్దరూ ఏదో మహరాజ కుటుంబానికి చెందిన వారన్నట్టు వినయంగా కావల్సినవి అందించాడు బేరర్. బయట వాతావరణం చాలా కోల్డ్ గా ఉండటం వల్ల విస్కీ తీసుకున్నారు శ్రీకర్, రూసీలు. జపాన్ గురించి, దాని చుట్టుపట్ల ఉన్న

ప్రదేశాలను గురించి తనకు తెలిసిన విషయాలన్నిటినీ ఏకబిగిన ఆమె బుర్రలోకి ఎక్కించేస్తున్నాడు శ్రీకర్.

"శ్రీకర్! నన్ను సింకారా తీసుకుపోతావా ?" ఉన్నట్టుండి అతని మాటలకు అడ్డు వస్తూ అడిగింది రూసీ.

చేతిలో ఉన్న విస్కీ గ్లాసును క్రింద పడేయబోయి ఆఖరి క్షణంలో దాన్ని చేజిక్కించుకున్నాడు శ్రీకర్. అతని వదనంలో ఆశ్చర్యం కొట్టవచ్చినట్లు కన్పిస్తోంది.

"మీరు టోక్యో రావడం ఇదే మొదటిసారి అన్నారు!"

"ఇప్పుడు మాత్రం ఏమన్నాను ? ఇది వరకు వచ్చాననలేదే ?"

"మరి సింకారా గురించి మీకు ఎలా తెలుసు ?"

"టూరిస్ట్ ఇన్ఫర్మేషన్ డిపార్టుమెంట్‌లో తెలుసుకున్నాను."

"మంచిపని చేశారు. దాన్ని గురించి మరచిపోవడం మరీ మంచిది."

"అది కాదు శ్రీకర్, ఆ ప్రదేశాన్ని చూడాలని ఉంది శ్రీకర్! ప్లీజ్."

గ్లాసులో ఉన్న విస్కీనంతా ఒక్క గుక్కలో తాగి కిందపెట్టి హేండ్ కర్ఛీఫ్‌తో పెదిమలు తుడుచుకున్నాడు శ్రీకర్. అతని ముఖం మీది చిరునవ్వు మాయమై అక్కడ సీరియస్‌నెస్ చోటుచేసుకున్నది.

"మైడియర్ రూసీ! మీరు జపానుకు కొత్తగా రావటం గనుక ఇక్కడి విషయాలు మీకు సరిగ్గా తెలియవ్. తెల్సుకోవటం చాలా మంచిది. నాక్కూడా పూర్తిగా తెలియక పోయినా సింకారాను గురించి చాలా విన్నాను. స్వయంగా

చూశాను కాబట్టి మీకు ఒక చిన్న సలహా ఇస్తాను. జపానులో ఒంటరిగా ఎక్కడయినా తిరగండి, ఏమయినా చేయండి. మీకేం భయం లేదు. ఆఖరికి ఆరేళ్ళ వయస్సుగల పిల్లలు గూడా మీకు హెల్ప్ చేస్తారు. బట్ ఫర్ గాడ్ సేక్ సింకారా సమీపంలోకి మాత్రం పోకండి. జపాను మొత్తంలో టోక్యో నగరం చాలా రౌడీ నగరం అని పేరు. టోక్యోలో సింకారా పూర్తిగా రౌడీలపేట. పట్టపగలే అక్కడ ఒంటరిగా తిరగడం ప్రమాదం. ఇక అర్ధరాత్రి సమయంలో మీలాంటి అందమైన యువతులు ఆ ప్రాంతాల్లో తిరగటం..." ఆపైన చెప్పలేక భుజాలు ఎగరవేసి ఊరుకున్నాడు.

"ప్లీజ్ శ్రీకర్! సింకారాకు పోదాం. ప్లీజ్" అతని భుజం మీద చెయ్యి వేసి మరింతగా బతిమాలింది రూసీ.

ఇక ఆమె మాటకు ఎదురు చెప్పలేక పోయాడు శ్రీకర్. బేరర్‌ని పిలిచి బిల్లు తెమ్మని సైగ చేశాడు.

"ఆల్‌రైట్ రూసీ, సింకారాకే పోదాం. కాని ఆ తర్వాత నన్ను నిందించినందువల్ల ప్రయోజనం ఉండదు. ముందే చెప్తున్నాను. మన ఇద్దరిలో ఎవరో ఒకరం కాళ్ళూ చేతులతో ఇంటికి చేరటం అంటూ జరగదు."

వారు ఎక్కిన టాక్సీ చీకట్లను చీల్చుకుంటూ పోయి సింకారా టౌన్ మధ్యలో ఆగింది. కిందికి దిగి టాక్సీ ఫేర్ చెల్లించి చుట్టూ చూశాడు. సింకారా సముద్రపు ఒడ్డున ఉన్నది. చల్లటి సముద్రపు గాలులు కత్తి పెట్టి కోస్తున్నట్లు వంటిని బాధపెడుతున్నాయి. పగలంతా షిప్స్‌లో పనిచేసిన వారందరూ పీకలదాకా త్రాగి తూలుతూ నడిబజార్లలో నిలబడి రకరకాల ఫీట్స్ చేస్తున్నారు. ఎక్కడ చూసినా ఒకటే గోల. చలిగాలి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=764**

* * *

**Read other books of Mr. Madhubabu @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=20**